
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన వెంకయ్యనాయుడు



**ఆత్మకూరు, ఏప్రిల్26ప్రభాతవార్త:** నేటి రాజకీయ వ్యవస్థలో సమూలమైన మార్పులు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఆత్మకూరు పట్టణంలో దివంగత మాజీ శాసనసభ్యులు డాక్టర్ బి.సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని వెంకయ్యనాయుడు చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ నాయకులకు శాశ్వత శత్రుత్వం ఉండరాదన్నారు. ఎన్నికైన తర్వాత పార్లమెంట్, శాసనసభ వంటి చట్ట సభల్లో హుందాతనంగా వ్యవహరించాలన్నారు. కొంతమంది ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధంగా జుగుప్స కరమైన రీతిలో తమ వ్యవహారశైలి ఉంటుందన్నారు. నాయకుల వ్యవహారశైలిని ప్రచార మాధ్యమాలద్వారా ఓట్లు వేసిన ఓటర్లు గమనిస్తుంటారన్నారు. ఇలాంటి నాయకులకు ఎన్నికల సమయాల్లో బటన్నొక్కి బుద్ధి చెప్పాలని ఆయన కోరారు. యువత మంచి వ్యక్తిత్వం ఉన్న ఆశయాలను అనుసరించి రాజకీయాల్లోకి ప్రవేశించాలన్నారు. ఆత్మకూరు శాసనసభ్యుడిగా డాక్టర్ బి.సుందరరామిరెడ్డి నీతివంతమైన, నిరాడంబరంగా, క్రమశిక్షణతో కూడిన రాజకీయాలు చేశారన్నారు. ఆయన రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజావైద్యునిగా వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించి నియోజకవర్గ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. సుందరరామిరెడ్డి కాంస్య విగ్రహాన్ని తన చేతులమీదుగా ఆవిష్కరింపచేసిన బొమ్మిరెడ్డి కుటుంబ సభ్యులకు వెంకయ్యనాయుడు ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా బిఎస్ఆర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం బిఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈసమావేశానికి మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి , రాష్ట్ర బిజెపి అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, సిపిఎం జిల్లా నాయకులు చంద్రా రాజగోపాల్, జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు చేవూరు దేవకుమార్‌రెడి , ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు బొల్లినేని కృష్ణయ్యనాయుడు, కొమ్మిలక్ష్మయ్యనాయుడు, కంచర్ల శ్రీహరినాయుడు, సర్వేపల్లి మాజీ ఎమ్మెల్యే సి.వి.శేషారెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి బిఎస్ఆర్ కుటుంబ సభ్యులు, ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని బిఎస్ఆర్ కుటుంబ అభిమానులు, పార్టీల కతీతంగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన అతిథులకు మాజీ ఎమ్మెల్సీ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి సారథ్యంలో వారి కుటుంబ సభ్యులు శాలువాలతో జ్ఞాపికలను అందజేశారు.

## ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎన్నటికీ మరువను



**ఆత్మకూరు, ఏప్రిల్26ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గాన్ని తాను ఎన్నటికీ మరచిపోనని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలిపారు. ఆత్మకూరు పట్టణ సమీపంలోని శ్రీధర్‌గార్డెన్స్‌లో బుధవారం వెంకయ్యనాయుడు నియోజకవర్గ ఆత్మీయులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ ఎన్నికల్లో తాను ఓటమి చెందిన తర్వాత రాష్ట్ర కేంద్ర స్థాయిలో అనేక పదవులను నిర్వహించానన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ అభివృద్ధికి, జిల్లా అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందించానన్నారు. ఆత్మకూరు నియోజకవర్గ ప్రాంతీయులు ఏ రంగంలో ఉన్నా చక్కగా రాణిస్తారన్నారు .ఈప్రాంతానికి చెందిన కొందరు రాజకీయాలకు సంబంధం లేకుండా పెద్ద ఎత్తున సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా వెంకయ్యనాయుడుకు టిడ్కో ఇళ్ళవద్ద వర్షాకాలంలో నీళ్ళు వచ్చి ఇబ్బంది పడుతున్నామని కాలనీవాసులు ప్లేకార్డులతో తమ సమస్యను ఏకరువు పెట్టారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గ బిజెపి నాయకులు చెరుకూరు రమణయ్యనాయుడు, జిల్లా బిజెపి నేతలు నరే ంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు గూటూరు మురళీకన్నబాబు, ఆత్మకూరు పట్టణానికి చెందిన బిజెపి నాయకులు కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## జొన్నవాడ దేవస్థానం ఇఒగా డబ్బుగుంట వెంకటేశ్వర్లు



**బుచ్చి ఏప్రిల్ 26 ప్రభాతవార్త** జొన్న వాడలోని శ్రీమల్లికార్జున స్వామి,శ్రీకామాక్షి తాయి, దేవస్థానం చైర్మన్‌గా డబ్బుగుంట వెంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు ఆయనకు శాలువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈకార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుమ్మా రఘురామయ్య, అర్చకులు తదితరులున్నారు.

# జగనన్న వసతి దీవెనతో విద్యార్థుల ఉన్నత చదువులకు సీఎం భరోసా



**నెల్లూరు అర్బన్, ఏప్రిల్26, ప్రభాతవార్త** జిల్లాలో జగనన్న వసతిదీవెన పథకం కింద ఉన్నత చదువులు చదువుతున్న 48,282 మందికి 46.98కోట్లను సీఎం జమ చేశారని రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెల్లడించారు. బుధవారం ఉదయం జగనన్న వసతి దీవెన నిధులను ముఖ్యమంత్రి విడుదల చేయగా నెల్లూరు కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి వర్చువల్‌గా రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,జడ్పీ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ,ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి,కలెక్టర్ హరినారాయణ్,జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య,విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరూ ఊహించని విధంగా విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుడుతూ,రాష్ట్రంలోని ప్రతి ఒక్క పేద విద్యార్థి చదువుకు ముఖ్యమంత్రి అండగా నిలుస్తున్నారన్నారు.ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి పేద విద్యార్థులకు కూడా దివంగత సీఎం రాజశేఖర్‌రెడ్డి కార్పొరేట్ విద్యను ఉచితంగా అందజేశారని,ఆయన స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విద్యావ్యవస్థలో అనేక సంస్కరణలకు శ్రీకారం చేట్టారన్నారు.నాడు-నేడు పథకం ద్వారా పాఠశాలల రూపు రేఖలు సమూలంగా మార్చిన ముఖ్యమంత్రి, అమ్మఒడి,జగనన్న వసతి దీవెన,విద్యాదీవెన,విద్యా కానుక, విదేశీ విద్య వంటి అనేక పథకాలను అమలు చేస్తూ విద్యార్థుల పాలిట ఒక వరంలా మారాయన్నారు.గత ప్రభుత్వం చెల్లించాల్సిన 1778కోట్ల రూపాయలతో పాటు,వసతి దీవెన,విద్యాదీవెన పథకాల ద్వారా ఈ నాలుగేళ్లలో 14,223కోట్ల రూపాయలను ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని క్రమం తప్పకుండా అమలు చేస్తూ,అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.విద్యార్థులందరూ ముఖ్యమంత్రి ఆశలు,ఆకాంక్షలకు అనుగుణంగా ఉన్నత చదువుల్లో రాణించి తల్లిదండ్రులకు,జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని మంత్రి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.తొలుత జగనన్న వసతి దీవెన నిధులకు సంబంధించి మెగా చెక్కును ప్రజాప్రతినిధులు,అధికారులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య,జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి కనకదుర్గా భవాని,ఐటిడిఏ అధికారి పరిమళ,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కందుకూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ దాడులు



**కందుకూరు, ఏప్రిల్26,ప్రభాతవార్త:** కందుకూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై అవినీతి నిరోధకశాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు.ఆకస్మికంగా తనిఖీలు చేశారు.దీంతో కార్యాలయ సిబ్బంది బిత్తరపోయారు. బయట ఉన్న స్టాంప్ వెండర్లు తలుపులు వేసుకుని పరారైయ్యారు.ఏసిబి అధికారులు కార్యాలయం వద్దకు చేరుకోవడంతో సిబ్బంది సైతం పరుగులు పెట్టారు.రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం ఆరుచోట్ల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలు,రెండుచోట్ల తహశీల్దార్ కార్యాలయాలపై ఏసిబి అధికారులు ఒకే కాలంలో తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం 3:30గంటల సమయంలో కందుకూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంపై 11మంది ఏసిబి అధికారులు తనిఖీలు చేపట్టారు.నెల్లూరు ఏసిబి డిఎస్పీ జె.మోహన్‌రావు ఆధ్వర్యంలో నలుగురు సీఐలతో పాటు పలువురు సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.రిజిస్ట్రార్ కార్యాలయంలోకి వెళ్లి రిజిస్ట్రేషన్ జరిగే పత్రాలను స్వాదీనపరుచుకున్నారు. రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో 1లక్షా30వేల రూపాయల నగదు కార్యాలయంలో స్వాదీనపరుచుకున్నట్లు ఏసిబి అధికారులు పేర్కొన్నారు.క్రయ,విక్రయాలకు సంబంధించి రికార్డులు క్షుణంగా పరిశీలిస్తున్నారు.రాత్రి 7గంటల వరకు ఈ పరిశీలన జరిపారు.గతంలో జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అక్కడకు వచ్చిన వారిని విచారించారు.కాగా సబ్‌రిజిస్ట్రార్ సుల్తాన్ గత రెండు రోజులుగా సెలవుపై వెళ్లి ఉన్నారు.కందుకూరు కార్యాలయ సిబ్బందిపై కొందరు ఫిర్యాదు చేసినట్లు ఇందులో భాగంగా తనిఖీలకు వచ్చామని ఏసిబి సిబ్బంది పేర్కొన్నారు.కాగా కార్యాలయం బయట స్టాంప్ వెండర్లు కొందరు కార్యాలయ సిబ్బందిపై తరుచూ ఫిర్యాదు చేస్తున్నారు.అయితే రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల ఈ దాడులు జరగడం గమనార్హం.

## జిల్లాలో పలువురు తహశీల్దార్లు బదిలీ

**నెల్లూరు అర్బన్,ఏప్రిల్26,ప్రభాతవార్త** నెల్లూరు జిల్లాలో ఆరుమంది తహశీల్దార్లను బదిలీ చేస్తున్నట్లు కలెక్టర్ ఎం.హరినారాయణ్ ఉత్తర్వులు జారీ చేశారు.ఉలవపాడు తహశీల్దార్ హుస్సేన్ కొండాపురంకు, కొండాపురం తహశీల్దార్ బ్రహ్మయ్య ఉలవపాడుకు, మర్రిపాడు తహశీల్దార్ హేమంత్ బోగోలుకు, అల్లూరు తహశీల్దార్ శ్రీరామకృష్ణ కలిగిరికి బదిలీఅయ్యారు. సెలవులో వున్న సోమ్లా నాయక్ దుత్తలూరు తహశీల్దార్‌గా, చంద్రశేఖర్ అల్లూరు తహశీల్దార్‌గా నియమించారు.

## ఇరిగేషన్‌లో రూ.100కోట్లపైగా దోపిడీ



**నెల్లూరు ఏప్రిల్ 26, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు జిల్లా జలవనరుల శాఖలో అవినీతి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ నాలుగేళ్ళలో తారాస్థాయికి చేరుకుందని, దాదాపు 100కోట్ల పైచిలుకు ప్రభుత్వ నిధులు వైసీపీ నేతల జేబుల్లోకి చేరిపోయాయని, ఈ అవినీతి అంతా మంత్రి కాకాణి, మాజీమంత్రి అనిల్‌తోపాటు వైసీపీ ఎమ్మెల్యేలు, నాయకులు కనుసన్నల్లో జరుగుతోందని తెలుగుదేశం పార్టీ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్రలు ఆరోపించారు. బుధవారం ఉదయం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయం నుంచి పార్టీ నాయకులు, తెలుగురైతు నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీగా బయలుదేరి రామలింగాపురం వద్ద ఉన్న జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీరు కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ఎదుట ఫ్లెక్సీలతో ప్రభుత్వ అవినీతిని ఎండగట్టి నిరసన ప్రదర్శన, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీకు కృష్ణమోహన్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వివిధ అంశాలపై సోమిరెడ్డి, రవిచంద్రలు ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం నేతలు కృష్ణమోహన్‌ను రానున్న 10రోజుల్లో తమకు జలవనరుల శాఖకు సంబంధించిన పూర్తి సమాచారాన్ని అందచేయాలని, లేనిపక్షంలో పదిరోజుల తరువాత భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యాలయాన్ని ముట్టడించడమే కాకుండా ఇక్కడ నిరవధిక ధర్నా కార్యక్రమాన్ని చేపడతామన్నారు. సోమిరెడ్డి, రవిచంద్రలు విలేఖరులతో మాట్లాడుతూ జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ళలో ప్రధానంగా జలవనరుల శాఖలో అవినీతికి హద్దుపొద్దు లేకుండా పోయిందన్నారు. ఎక్కడ చూసినా అవినీతి రాజ్యామేలుతోందన్నారు. వందల కోట్ల రూపాయలు ప్రజాసొమ్మును వైసీపీ అవినీతిపరుల జేబుల్లో చేరిపోతుండడం, దానికి ఇరిగేషన్ శాఖ అధికారులు వత్తాసు పలకడం క్షమించరాని నేరమన్నారు. తాము ఇప్పటికే ఆర్‌టిఐ ద్వారా ఇరిగేషన్ శాఖలో మంజూరైన పనుల వివరాలు, పనుల పురోగతి, బిల్లుల చెల్లింపులకు సంబంధించిన వివరాలు తెలియచేయాల్సిందిగా జలవనరుల శాఖ అధికారులను కోరగా దానికి స్పందించిన అధికారులు సుమారు వెయ్యి పేజీల వరకు సమాచారం ఇవ్వాల్సి వస్తుందని, పేజీకి రూ.2లు వంతున రూ.2వేలు చెల్లిస్తే సమాచారం ఇస్తామని చెప్పగా తమ పార్టీ నేతలు రూ.2వేలు డీడీ రూపంలో చెల్లించారని, అయితే కేవలం 180 పేజీలు మాత్రమే సమాచారం ఇచ్చి మిగిలిన సొమ్మును తమకు తిరిగి ఇచ్చేశారని, అధికారులను ప్రశ్నిస్తే మంత్రి కాకాణి ఇవ్వనీయడం లేదని, మంత్రి మాటలు కాదని తాము సమాచారం అందించలేమని చేతులెత్తేయడం సిగ్గుచేటన్నారు. ప్రజలు కట్టే పన్నులతో జీతాలు తీసుకుంటున్న ఇంజనీర్లు తాము ప్రభుత్వ ఉద్యోగులమని మర్చిపోయి వైసీపీ నాయకులకు, మంత్రులకు, ఎమ్మెల్యేలకు గుమస్తాలుగా మారిపోయి ఊడిగం చేయడం క్షమించరాని నేరమన్నారు. ఇలాంటి అవినీతి అధికారులకు ఒక్కరోజు కూడా ఉద్యోగంలో కొనసాగే అర్హత లేదన్నారు. రెగ్యులర్ నిధులు, డ్రైనేజీ నిధులు, ఎఫ్‌డిఆర్ నిధులు, ఓఅండ్ఎం నిధులతో వివిధ ప్రాంతాల్లో, వివిధ రూపాల్లో చేపట్టాల్సిన పనులను వైకాపా మంత్రులతో, ఎమ్మెల్యేలతో కుమ్మక్కై అధికారులు ఒకే పనిని నాలుగైదు పద్దుల్లో చేస్తూ ప్రజల నిధులను అడ్డగోలుగా వైసీపీ నాయకులకు దోచిపెడుతున్నారన్నారు. దీనిపై సమగ్ర విచారణ చేపట్టి అవినీతిపరులను శిక్షించాల్సిన అవసరం ఉందన్నారు. ఒకే పనికి ఒకే బిల్లు చెల్లించాల్సి ఉండగా ఈ దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వంలో నాయకులు, అధికారులు కలిసి అదే పనికి రెగ్యులర్ నిధుల నుంచి కూడా బిల్లులు చేయించుకుంటున్నారని, ఇలా నాలుగైదు రూపాల్లో ఒకే పనికి కోట్ల రూపాయలు బిల్లులను అవినీతి అధికారులతో కలిసి తీసుకుంటున్నారన్నారు. అలాగే గ్రామాల్లో ఉంటే పిల్ల కాలువల పనులను ఆయా రైతులు ఎకరాకి కొంత సొమ్మును వసూలు చేసి నియోజకవర్గంలో మంత్రి కాకాణి కనుసన్నల్లో ఇరిగేషన్‌లో భారీ కుంభకోణాలు జరిగాయని, సర్వేపల్లి రిజర్వాయర్ పరిధిలో కాకాణి అనుచరులు వందలకోట్లు తప్పుడు బిల్లులతో తినేశారని ఆరోపించారు. నిరంతరం రాజకీయాలంటేనే అసహ్యం కలిగేలా తన తొత్తులతో తప్పుడు మాటలు మాట్లాడిస్తూ తొడలు కొట్టే ప్రస్తుత మంత్రి కాకాణి, మాజీమంత్రి అనిల్‌లకు ఏ మాత్రం దమ్ము, ధైర్యం ఉంటే ఈ నాలుగేళ్ళలో జిల్లాలో జరిగిన ఇరిగేషన్ పనుల వివరాలను, పనుల పురోగతిని చెల్లించిన బిల్లుల వివరాలకు అన్ని పద్దుల కింద బహిరంగపరచాలని సవాల్ విసిరారు. ఇరిగేషన్ అధికారులు కూడా తాము అడిగిన సమాచారం ఇచ్చేందుకు మంత్రి కాకాణి, అనిల్‌లకు భయపడిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం.విజయరామిరెడ్డి, నెలవల.సుబ్రమణ్యం, పాశం.సునీల్‌కుమార్, కోవూరు, కావలి, నెల్లూరు నగరం నియోజకవర్గాల ఇన్‌చార్జులు పోలంరెడ్డి.దినేష్‌రెడ్డి, మాలేపాటి.సుబ్బానాయుడు, రాష్ట్రపార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి పెళ్లకూరు.శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి సాబిర్‌ఖాన్, మామిడాల.మధు, కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి, రాధాకృష్ణమనాయుడు, వేనాటి.సతీష్‌రెడ్డి, కప్పిర.శ్రీనివాసులు, దొడ్డపనేని.రాజానాయుడు, జలదంకి.సుధాకర్, కె.బాలకృష్ణచౌదరి, దశరథరామయ్య, పిట్టి.సత్యనాగేశ్వరరావు, కప్పిర.రేవతి, కువ్వారపు.బాలాజీ, ఆకుల.హనుమంతు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్పందన అర్జీలపై నిర్లక్ష్యం తగదు





**నెల్లూరు అర్బన్,ఏప్రిల్26,ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ హెచ్చరించారు.బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి అన్ని మండలాల తహశీల్దార్లు,ఎంపీడీవోలలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన,గ్రామ వార్డు సచివాలయాల సమస్యలపై అన్ని శాఖల అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలని,నిర్దేశిత గడువులోగా పరిష్కార మార్గం చూపాలని,అర్జీదారుడు చెందేలా సమస్యను పరిష్కరించాలన్నారు.అర్జీదారుడికి ఎండార్స్మెంట్ కంప్యూటర్‌లో టైప్ చేసి మాత్రమే ఇవ్వాలని,చేతిరాతతో ఎండార్స్మెంట్ ఇస్తే చర్యలు తప్పవని అన్నారు.వచ్చిన అర్జీలు మళ్లీ మళ్లీ రాకుండా అర్జీలను క్షుణంగా చదివి,అర్థం చేసుకుని పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు.తప్పుడు సమాధానాలు,తప్పుడు ఫోటోలు అప్లోడ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.స్పందన పోర్టల్‌ను ఆయా శాఖల విభాగాధిపతులు ప్రతిరోజూ మూడుసార్లు తనిఖీ చేసేలా ఒక అధికారిని ప్రత్యేకంగా కేటాయించి పర్యవేక్షించాలన్నారు. అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించే పూర్తి బాధ్యత హెచ్ఓడీలదే అన్నారు.అలాగే అన్ని సచివాలయాల్లో ఇన్స్పెక్షన్ రిజిస్టర్‌ను ఉంచాలని,వారంలో నాలుగుసార్లు అర్డీవోలు,మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు సచివాలయం తనిఖీ చేసి ఇన్స్పెక్షన్ రిజిస్టర్‌లో రిమార్కులు నమోదు చేయాలన్నారు. జాయింట్ సమాచారాన్ని తెలిపే బుక్లెట్లు,వాల్ పోస్టర్లు,లబ్ధిదారుల జాబితాలను సచివాలయాల్లో తప్పనిసరిగా ప్రచురించాలన్నారు.వాలంటీర్లు వారంలో 3సార్లు సచివాలయానికి వచ్చి బయోమెట్రిక్ వేసేలాచర్యలు చేపట్టాలన్నారు. త్వరలోనే స్పందన తరహాలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుందని, ఒక ప్రత్యేక బృందం అర్జీల పరిష్కారంపై దృష్టి సారించనున్నట్లు చెప్పారు.అధికారులందరూ బాధ్యతగా వ్యవహరించి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.అనంతరం డిఆర్డిఏ పిడి మండలాల వారీగా ప్రభుత్వ కార్యక్రమాల పురోగతిపై సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్, డిఆర్ఓ వెంకట నారాయణమ్మ,జడ్పీ సీఈవో చిరంజీవి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

**ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీల అమలుకు ఆయా శాఖల జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ఫాలో చేయాలని కలెక్టర్ హరినారాయణ్ సూచించారు. ప్రజాప్రతినిధులు ఇచ్చిన విన్నపాలపై ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు ఏ స్థాయిలో ఉన్నాయో కలెక్టరేట్లోని శంకరన్‌హాల్‌లో అధికారులతో సమీక్ష చేశారు. హామీలపై ప్రజలలో ఎంతో నమ్మకం ఉంటుంది కాబట్టి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పరిష్కరించాలన్నారు.నిధుల కోసం స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో రాష్ట్రస్థాయి అధికారులతో సంప్రదించాలన్నారు.సీఎం సంబంధిత శాఖల సెక్రటరీలు హామీలపై సమీక్ష చేశారు.సిపిఓ సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో పనిచేసి నివేదికలు తయారు చేయాలన్నారు. ఇరిగేషన్,పంచాయతీ రాజ్,ఏపీఐఐసీ, అర్డబ్ల్యుఎస్, ల్యాండ్‌ఎక్విజేషన్, ఎండోమెంట్స్,ఎడ్యుకేషన్ తదితర శాఖలపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటనారాయణమ్మ,సిపిఓ ఎ.ఎస్.రాజు, డీఎఫ్ఓ చంద్రశేఖర్, శ్రీనివాసులు, ఇరిగేషన్ ఆర్‌డబ్ల్యుఎస్ అర్అండ్‌బి పంచాయతీరాజ్, ఎస్.ఇ,లు వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కో ఆపరేటివ్ బ్యాంకులు బలంగా ఉంటేనే రైతులకు మేలు



**బుచ్చి ఏప్రిల్ 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలో వవ్వేరు కో ఆపరేటివ్ రూరల్ బ్యాంకు,బుచ్చిరెడ్డిపాళెం రూరల్ బ్యాంకు రెండు రైతులకు సేవలు అందించడంలో అగ్రస్థానంలో ఉన్నాయని వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రశంసించారు. బుచ్చిరెడ్డిపాళెం ంలోని వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంకును సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతు కో ఆపరేటివ్ బ్యాంకులు ఆరోగ్యంగా ఉంటే రైతులకు మేలు జరుగుతుందని చెప్పారు.కోఆపరేటివ్ బ్యాంకులు నిర్వీర్యం అయితే ప్రవేటు బ్యాంకు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తాయని అన్నారు.ముఖ్యమంత్రి కృషి వల్ల 13 జిల్లాలో కో పరేటివ్ బ్యాంకులు లాబాలు బాటలో నడుస్తున్నాయి.అలాగే అప్కాబ్ బ్యాంకులు కూడా లాభాల బాటలో నడుస్తున్నాయి.వాణిజ్యబ్యాంకులు కో ఆపరేటివ్ సెక్టార్‌పైన ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినప్పుడు ఆయన కో ఆపరేటివ్ బ్యాంకులకన్నా తక్కువ వడ్డీకి ఇవ్వండి అంటు సుతిమిత్తంగా వారికి చెప్పడం జరిగిందని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత ఉన్న వవ్వేరు కో ఆపరేటివ్‌కి యర్రంరెడ్డి స్వర్ణమ్మ చైర్మన్‌గా ఉండడం అభినందనీయం. రెండోకారు సుమారుగా 2 లక్షల 40 వేల ఏకరాలకు నీరు ఇవ్వాలని తీర్మానించాం. నీటి లభ్యతను బట్టి మరింత ఎక్కువ ఇచ్చేందుకు కృషి చేస్తాం.పాత జిల్లాలో ప్రకారం 4 లక్షల 20 వేల ఏకరాలకు ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్ని బ్యాంకులకు ఇచ్చిన విధంగా వవ్వేరు బ్యాంకుకు కూడా సహకారం అందిస్తాం.

శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ఆలోచనల మేరకు బ్యాంకు అభివృద్ధికి అన్ని విదాల సహకరిస్తామని ఆయన తెలిపారు. ఆర్‌బికె కేంద్రాలకు అనుసంధానంగా కో ఆపరేటివ్ రంగంలోనే ప్రతిదగ్గర మల్టి పరపస్ గౌడన్లు ,డ్రైయింగ్ ప్లాట్ పాం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి విడతో 1005 మొదటి విడతలో వచ్చాయి.1018 రెండో విడతలో మల్టిపరస్ గౌడన్లు మంజూరు అయ్యాయని తెలిపారు.10778 ఆర్‌బికె కేంద్రాలు 7 వేలు కేంద్రాలు పూర్తి దశకు వచ్చాయి.3 వేల ఆర్‌బికె కేంద్రాలు పూర్తి అయ్యాయి.మిగిలిన 7778 కేంద్రాలు త్వరలోనే పూర్తి అవుతాయని చెప్పారు.ఈకార్య క్రమంలో బ్యాంకు జిల్లా అధికారులు పెన్నాడెల్టా ప్రాజక్టు చైర్మన్ యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా స్వాగతించారు.ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు మేనకూరు సీతారామిరెడ్డి మోర్ల మురళీ,కౌన్సిలర్ చీర్ల ప్రసాదవ్‌యాదవ్,కోడూరు మధుసూదన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి,యిన్నమూరి నరసింహరావు,లఘంతోటి మస్తానయ్య,సర్పంచ్ రజినికాంత్, బ్యాంకు సెక్రటరీ శ్రీనివాసులు,పిడుగు మధు,కౌన్సిలర్ యానాధిరెడ్డి,డాక్టర్ అల్లాబక్ష,పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మే నెల 1 నుండి 7 వరకు కోనలో నృసింహుని బ్రహ్మోత్సవాలు



**పెంచలకోన(రాపూరు),ఏప్రిల్26ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు మే నేల1వ తేది నుండి 7వ తేది వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా పెద్ద ఎత్తున స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లుఆయన తెలిపారు.బ్రహ్మోత్సవ కార్యక్రమాల వివరాలుస్వామి వారి బ్రహ్మోత్సవాలో బాగంగా తోలిరోజైన 1వ తేది సోమవారం ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తులను కాలి నడకనపల్లకిలో గోనుపల్లి నుండి కోనకు తీసుకు రావడం,ఉదయం 9 గంటలకు గోనుపల్లిలోని గొల్లబోయిన స్వామి వారికిస్వామి వారి తోలిదర్శనం, మద్యాహ్నం 12 గంటలకు స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం),ప్రత్యేక పూల ఆలంకరణ, పట్టు వస్త్రాల సమర్పణ, సాయంత్రం స్వామి,అమ్మవార్ల ఆలయాలు,అంజనేయ స్వామివారి ఆలయాలకు పూల అలంకరణ,సాయంత్రం 5 గంటలకు అనుజ్ఞ వేదస్వస్తి, విష్వక్షేనారాధన, పూణ్యాహావచనం,అంకురార్పణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 2వ తేది మంగళవారం ఉదయం 10 గంటలకు ధ్వజారోహణం,రాత్రి శేషవాహన సేవ,3వ తేది బుదవారం ఉదయం 8.30 గంటలకు హంసవాహన సేవ, రాత్రి శేష వాహన సేవ,3వ తేది బుదవారం ఉదయం హంస వాహన సేవ,రాత్రి బంగారు హనుమంత సేవ నిర్వహించడం జరుగుతుందన్నారు. 4వ తేది గురువారం నృసింహ జయంతి సందర్భంగాఉదయం సింహ వాహన సేవ, రాత్రి బంగారు గరుడ సేవ వుంటుందన్నారు. 5వ తేది శుక్రవారం ఉదయం 9 గంటలకుస్వామి,అమ్మవార్ల తిరుకళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 6 గంటలకు రథోత్సవం, రానరతి9 గంటలకు గజవాహనోత్సవం, 6వ తేది శనివారం ఉదయం 7.30కు వసంతోత్సవాలు, 9 గంటలకు చక్రస్నానం,సాయంత్రం 5 గంటలకు తెప్పోత్సవం, రాత్రి 9 గంటలకు అశ్వ వాహన సేవ, రాత్రి 11 గంటలు ధ్వజావరోహణంనిర్వహించడం జరుగుతుందని తెలిపారు. స్వామి వారికి నిర్వహించే బ్రహ్మోత్సవాలల పెద్ద ఎత్తున భక్తులు పాల్గోనిస్వామి వారిని దర్శించుకోని స్వామి వారి కృఫకు పాత్రులు కావాలని ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి కోరారు.

## మానమ్మకం -మాభవిష్యత్తు నువ్వే జగన్



**సీతారామపురం ఏఫ్రిల్ 26 ప్రభాతవార్త:** సీతారామపురం మండలంలోని బాలయాపల్లి పంచాయితీలోని మానమ్మకం నువ్వే- మాభవిష్యత్తు జగన్ కార్యక్రమంలో సొసైటీ అద్యక్షులు కల్లూరు జనార్ధన్‌రెడ్డి నిర్వహించారు. బాలయపల్లి సచివాలయం పరిధిలోని గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి అందాయని వైసిపి ప్రభుత్వ పథకాల లబ్దితో ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజలు వైసిపి ప్రభుత్వంపై ఎంతో ఆసక్తి చూపిస్తున్నారని అన్నారు. తామందరం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెంటే వుంటామని తెలిపారు. అన్ని రంగాలలో రాష్టం ముందంజలో ఉందని పార్టీలకు అతీతంగా ప్రతి సంక్షేమపథకం ప్రజలకు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రబుత్వం అన్నారు.గతంలో పెన్షన్‌కోసం ఎదురు చూడాల్సిన పరిస్దితి ఉండేదని ప్రస్తుతం గ్రామ వాలింటరీలు తమ వద్దకు వచ్చి పెన్షన్ ఇస్తున్నారని,అవ్వాతాతలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ఈకార్యక్రమంలో గృహసారదులు, గ్రామస్తులు పాల్గోన్నారు.

## పేద విద్యార్థి వైద్య ఖర్చులకు బెస్ట్ వాకర్స్ పది వేలు వితరణ



**కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ప్రమాదంలో గాయపడిన పేద విద్యార్థి వైద్య ఖర్చుల నిమిత్తం కావలి బెస్ట్ వాకర్స్ అసోసియేషన్ బుధవారం పది వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈ సందర్భంగా ఈ అసోసియేషన్ అధ్యక్షులు, విశ్రాంత ఎస్ఐ టి.వి.శేషయ్య మాట్లాడారు. కావలి మండలం మోర్లవారిపాలెం గ్రామానికి చెందిన చిలకా తిరుపతిరావు అనే పేద విద్యార్థి ఆటో ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడన్నారు. చికిత్స చేసుకునేందుకు డబ్బులు లేవన్న విషయం తమ దృష్టికి రావడంతో ఈ ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ విద్యార్థి తండ్రి చిన్నతనంలో చనిపోయాడన్నారు. తల్లి చిరు వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తుందన్నారు. ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న ఈ విద్యార్థి మంచానికే పరిమితమై నడవలేని స్థితిలో వున్నందున ఆయన సోదరుడు చేతికి ఈ నగదు అందజేశామన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ సాయి హవా



**కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలలో కావలి శ్రీ సాయి జూనియర్ కళాశాల విద్యార్థిని వై.యామిని ఎంపిసిలో ప్రతిభను చాటిచెప్పింది. 1000/979 మార్కులు కైవసం చేసుకొని అందరి ప్రశంసలు అందుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ బత్తిన అయ్యలరెడ్డి మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థిని యామిని మంచి మార్కులు సాధించి టాపర్‌గా, స్టేట్ ర్యాంకర్‌గా నిలిచారన్నారు.

## రూ.6వేలతో హైస్కూలుకి వాచ్‌మన్ మే 1 నుంచి అమలు

**డ్వలేటివారిపాలెం ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ప్రతి ఉన్నతపాఠశాలకి ఒక నైట్ వాచ్‌మన్‌ని నియమించనున్నారు.ఈ మేరకు జీవో ఎమ్మెస్ నంబరు 30ని,మార్చి 19,2023న ప్రభుత్వం విడుదల చేసింది.దీంతో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం నుంచి ఈ సౌకర్యం లేక పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతుండేవారు.పాఠశాలలు ఆకతాయిలకు నిలయంగా ఉండేవి.పాఠశాల ఆవరణతోపాటు భవనాలు పాడై పోవడం,మలమూత్రాలు విసర్జించడం,అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారడం తదితర సమస్యలుతో సతమతమవుతుండేవారు.గతంలో నలదలపూరు పాఠశాలలో పాఠశాల రికార్డులను సైతం దగ్గం చేశారు.ఈ నేపద్యంలో ఇటీవల నాడు-నేడు పథకం కింద ప్రతి పాఠశాలకు లక్షలాది రూపాయలు పాఠశాలలను ఆధునీకరించారు.ఆధునిక సాంకేతికపరిజ్ఞానంతో కూడిన వసతులు,వనరులుసమకూర్చారు.గత అనుభవాల దృష్ట్యా కాపలాదారుని అవసరాన్ని ప్రభుత్వం గుర్తించింది.రూ.6వేలతో ప్రతి పాఠశాలకు నైట్ వాచ్‌మన్‌ను నియమించుటకు అవసరమైన విధివిదానాలను విద్యాశాఖ డైరక్టర్ జిల్లా విద్యాశాఖాధికారులకు ఆదేశాలుపంపారు.ప్రధానోపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల కమిటీ కన్వీనర్ ఆధ్వర్యంలో ఈ నియామకం చేపట్టనున్నారు.ఈ విషయమై ఎంఈవో రవికుమార్ మాట్లాడుతూ వచ్చేనెల 1వ తేదీ నుంచి ఈ నియామకాలు అమలులోకి వస్తాయన్నారు. ఈ లోపు నియామకపు ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు ఇందుకు సంబందించిన ఉత్తర్వులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు చేరినట్లు తెలిపారు. నిబందనల మేరకు నియామకాలు ఈ నెలాఖరుకు పూర్తిచేయాల్సి ఉందన్నారు.

## వైఎస్ఆర్ జలజీవన్ మిషన్ పథకాన్ని అమలు చేయాలి



**వింజమూరు, ఏప్రిల్26ప్రభాతవార్త:** వింజమూరు మండలానికి మంజూరైన వైఎస్ఆర్ జలజీవన్ మిషన్ పథకాన్ని వెంటనే సంబంధిత శాఖ అధికారులు ఉపయోగంలోకి తెచ్చి ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించాలని జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పులిచర్ల వెంకటనారాయణరెడ్డి కోరారు. బుధవారం వింజమూరు ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో డిఇ ని కలిసి వినతిపత్రం అందజేశారు. సుమారు 4కోట్ల రూపాయల వ్యయంతో 2016లో ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పేరుతో మొదలు పెట్టి ప్రభుత్వం మారిన తర్వాత వైఎస్ఆర్ జలజీవన్‌మిషన్ పథకంగా పేరుమార్చి పనులు పూర్తి అయినా ప్రారంభించలేదన్నారు. జలజీవన్ పథకం కింద మంజూరైన ట్రాక్టర్లు, ట్యాంకర్లు తుప్పుపట్టి పోతున్నాయన్నారు. ట్రాక్టర్ల విలువైన సామాగ్రిని కూడా గుర్తు తెలియని వ్యక్తులు తీసుకెళుతున్నారు. వెంటనే వాటిని పరిరక్షిస్తూ పథకాన్ని ప్రారంభించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు డేగా మధుయాదవ్ , బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## సచివాలయాల్లో ఆధార్ ప్రత్యేక సేవలు



**వింజమూరు, ఏప్రిల్26ప్రభాతవార్త:** వింజమూరు మండలంలోని వివిధ గ్రామ సచివాలయాల్లో 2వ విడతలో భాగంగా ప్రజలకు ఆధార్ సేవలను సచివాలయ సిబ్బంది అందిస్తున్నారు. గతంలో మొదటి విడతగా 18,19,20తేదీల్లో వింజమూరు మండల కేంద్రంతోపాటు పలు గ్రామ సచివాలయాల పరిధిలో ఈసేవలను అందించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ఎంపిడిఒ ప్రసన్నకుమారి సూచనలు, సలహాల మేరకు గ్రామ సచివాలయ సిబ్బంది 26,27తేదీల్లో మిగితా గ్రామాల్లో ఆధార్‌సేవలకు సచివాలయాల్లో సన్నాహాలు చేశారు. మండలలోని బుక్కాపురంలో ఆధార్‌ప్రత్యేక డ్రైవ్ సందర్భంగా ఆధార్ సూపర్‌వైజర్ షేక్ అబ్దుల్‌బాషా ఆధ్వర్యంలో కొత్త ఆధార్‌నమోదు, చిరునామా మార్పు, ఫోన్‌నెంబర్ అనుసంధానం, వేలిముద్రల అప్‌డేట్ , ధృవీకరణ పత్రాల అప్‌డేట్ చేస్తున్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మన్మధరావ్, డిజిటల్ అసిస్టెంట్లు జి.ఉదయ్‌కిరణ్, నాగేశ్వరరావ్, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తిప్పిరెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**వింజమూరు ,ఏప్రిల్26ప్రభాతవార్త:** వింజమూరు పంచాయతీ పరిధిలోని చిట్టేటిమిట్ట గ్రామంలో జరుగుతున్న శ్రీరాముని ఉత్సవాలను పురస్కరించుకొని బుధవారం జరిగిన కళ్యాణోత్సవం సందర్భంగా వన్ విలేజ్-వన్‌ఇండియా, దీనదేవోభవ, తిప్పిరెడ్డి వెంకటచలమారెడ్డి-నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మెన్, మాజీ శాసనసభ్యులు తిప్పిరెడ్డినారపరెడ్డి భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా నారపరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో గణపం పెదమాలకొండారెడ్డి, చిట్టేటిమిట్ట గ్రామస్తులు పాల్గొన్నారు.

## చెరుకుమూడి,పిడూరుపాళెం గ్రామలలో డ్రోన్‌తో రీసర్వే



**మనుబోలు,ఏప్రేల్26,ప్రభాతవార్త:** మండలంలోని చెరుకుముడి,పిడూరుపాళెం రెవెన్యూ గ్రామాలలో బుధవారం డ్రోన్ సహాయంతో రీసర్వే చేశారు.పిడూరుపాళెంసర్వే పూర్తయింది.చెరుకుమూడి రెవెన్యూ సర్వే పూర్తవుతుందని మండల సర్వేయర్ ఎం.గోపికృష్ణ తెలిపారు.చెరుకుమూడి రీసర్వే కార్యక్రమంలో కొమ్మల పూడి సర్పంచ్ బందెల వేణుగోపాల్,రీసర్వే డి.టి శ్రీకాంత్‌రెడ్డి,మండల సర్వేయర్ గోపికృష్ణ,విలేజ్ సర్వేయర్ వంశీకృష్ణ,వి.ఆర్.ఒ శ్రీనివాసులు,పిడూరుపాళెం గ్రామంలోవిలేజ్ సర్వేయర్ అజయ్ కుమార్,వి. ఆర్.ఒ భగవాన్ పాల్గొన్నారు.ఇప్పటివరకు మండలంలో 12గ్రామాలలో రీసర్వే పూర్తిచేశారు.8గ్రామాలు త్వరలో పూర్తిచేస్తామని మండల సర్వేయర్ గోపికృష్ణ తెలిపారు.

## సమస్యలు తలెత్తకుండా జగనన్న శాశ్విత భూ హక్కు



**కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ సమస్యల వివాదాలు, హద్దుల వివాదాలు తలెత్తకుండా వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి వైఎస్ఆర్ జగనన్న శాశ్విత భూహక్కు, భూరక్ష పథకాన్ని రూపొందించడం జరిగిందని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో బుధవారం ఈ పథక కార్యక్రమానికి టెంకాయ కొట్టి ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటీష్ ప్రభుత్వం సర్వే చేసిందన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో ఈ సర్వేకి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. డ్రోన్ యంత్రంతో భూ సర్వే, ఇళ్ళ సర్వే జరుగుతుందన్నారు. దీనివల్ల ఆ యజమానికి సంబంధించిన వివరాలతో హద్దులతో కూడిన పత్రాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. దీంతో భూ హక్కు వివాదాల సమస్యల్ని శాశ్వితంగా పరిష్కరించినట్లవుతుందన్నారు. ఈ రోజు ఈ డ్రోన్ యంత్రం ఆర్డీవో కార్యాలయ సర్వే చేసిందన్నారు. మన కావలి పట్టణంలో స్థిరాస్తుల సర్వే ప్రారంభమైందన్నారు. గ్రామాలలో సర్వే జరుగుతుందన్నారు. ఇది చాలా మంచి కార్యక్రమమన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పెట్టుకొని జగనన్న పాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీవో శీనానాయక్, కావలి మున్సిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు, సచివాలయ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాడు తహసిల్దార్ బదిలీ

**మర్రిపాడు,ఏప్రిల్26ప్రభాతవార్త:** మర్రిపాడు మండల తహసిల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్‌ను బోగోలు మండలానికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ హరినారాయణన్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. హేమంతకుమార్ స్థానంలో డిప్యూటీ తహసిల్దార్ ఆనందరావ్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం. హేమంత్‌కుమార్ సుమారు ఏడాది క్రితం మర్రిపాడు తహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్వల్ప వ్యవధిలోనే ఆయన బదిలీ అయ్యారు.

## శ్రీవెంకటేశ్వర కాలేజీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరిక్షలు

**కొడవలూరు ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంలోని శ్రీవెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ దత్తత గ్రామమైన ఎన్టీఆర్ ఎసీ, ఎస్టీ కాలనీలో ఏడురోజుల పాటు అనగా సోమవారం నుండి ఆదివారం వరకు ఎన్ఎస్ఎస్ యూనిట్ వారి ప్రత్యేక క్యాంప్ కార్యక్రమంలో భాగంగా మూడోవరోజు అనగా బుధవారం స్మార్ట్‌విజన్ ఐ హాస్పిటల్ మరియు కొండారెడ్డి దంతవైద్యశాల వైద్య బృందాల సహకారంతో 60 మంది కాలనీవాసులకు ఉచిత కంటి పరిక్షలు మరియు 58 మందికి ఉచిత దంత పరిక్షలు నిర్వహించారని కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ కుమార్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్‌లో 4వ రోజుగా మెడికొవర్ హాస్పెటల్ వైద్య బృందం సహకారంతో కాలనీ వాసులకు ఉచితంగా షుగర్, బిపి తదితర వైద్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వటం జరుగుతుందిని తెలిపారు. ఈ అవకాశం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు ఎస్‌డి మౌసిన, డాక్టర్ సిహెచ్. చంద్రశేఖర్, ఎం. వెంకటేశ్వర్లు, మరియు ఎన్టీఆర్ కాలనీ ప్రధమిక పాఠశాల ప్రధానోపధ్యాయులు విజయ లక్ష్మీ,ఉపాధ్యాయులు సుబ్బారావు మరియు విద్యార్థులు పాల్గోన్నారు.

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని కలిసిన అంకినపల్లి



**వింజమూరు, ఏప్రిల్26ప్రభాతవార్త:** కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మాజీ ఎఫ్‌సిఎ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. వెంకటాచలంలోని అక్షర విద్యాలయం వార్షికోత్స వానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన వెంకయ్య నాయుడు, కిషన్ రెడ్డిలను అంకినపల్లి కలిశారు. ఈసందర్భంగా ఆయన టూరిజం శాఖామంత్రి కిషన్‌రెడ్డికి నల్లగొండ్ల లక్ష్మీనర్శింహస్వామి ఆలయ అభివృద్ధికి సహకారమందించాలని కోరారు.

## మినగల్లులో రైతుపై దాడి



**బుచ్చి ఏఫ్రిల్ 26 ప్రభాతవార్త:** బుచ్చిరెడిపాళెం మండలంలోని మినగల్లు గ్రామాంలో పొలంలో తోలుకున్న మట్టికి డబ్బులు ఇవ్వమని అడిగినందుకు రైతుపైన దాడి చేయడంతో రైతు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశారు. బాధుడి కధనం మేరకు అల్లం శ్రీనివాసులు అనే రైతుకు పొలం ఉంది. శ్రీనివాసులు పొలంలో జై సూర్య అనే వ్యక్తి మట్టి తోలుకున్నాడు.అయితే మట్టితోలుకున్న జై సూర్యాని డబ్బులు ఇమ్మని అడుగగా అందుకు ఆగ్రహించిన జై సూర్య అల్లం శ్రీనివాసులుపై దాడి చేయడంతో ఆయన పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రజల సంక్షేమమే సియం జగనన్న లక్ష్యం



**కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పరిపాలన సాగిస్తూ అందరి మన్ననలు పొందుతున్నారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణ 35వ వార్డులో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చేపట్టారు. ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తునా న్నమన్నారు. ఇప్పటికి 110 రోజులుగా తిరుగుతున్నామని ఏ వార్డులో తిరిగినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. మంచి స్పందన వుందన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను దీవించాలన్నారు. కావలి పట్టణ, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా పెట్టుకొని పనిచేస్తున్నామన్నారు.ప్రజలకు ఏ సమస్య తలెత్తినా తన దృష్టికి తీసుకురావాలన్నారు.ప్రతి ఒక్కరిని ఆయన ఆప్యాయతగా పలకరిస్తూ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఆయన వెంట వైసిపి నేతలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ ఫలితాలలో సాయి కోఆపరేటివ్ విద్యార్థుల ప్రతిభ



**కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ ఫలితాలలో కావలి పట్టణంలోని సాయి కోఆపరేటివ్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటిచెప్పారు. బుధవారం విద్యార్థులను అభినందించి కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్‌రెడ్డి మాట్లాడారు. జూనియర్ ఇంటర్‌లో ఎ.విశాలక్షి 462/470,జె.జాహ్నవి 459/470 మార్కులు సాధించి ప్రతిభను చాటిచెప్పారన్నారు. 400 మార్కులు పైబడి 15 మంది విద్యార్థులు సాధించారన్నారు. సీనియర్ ఇంటర్‌లో టి.శ్రీలక్ష్మి 975/1000, ఎస్.కె.ఆసియా 967/1000 మార్కులు సాధించారన్నారు. 900 మార్కులు పైబడి 12 మంది విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత సాధించారన్నారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## మేయర్‌పై దాడిని ఖండిస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా




**నెల్లూరు అర్బన్,ఏప్రిల్26,ప్రభాతవార్త:** మేయర్‌పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని గిరిజన సంఘాలు,కోర్యాయి నగరంలోని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ధర్నా చేపట్టారు.గిరిజన సంఘాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరుచిన్న పెంచలయ్య ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు.నెల్లూరు నగర మేయర్ స్రవంతిపై జరిగిన దాడిలో పాల్గొన్న వారిని అరెస్టు చేయాలని అధికారులు వెంటనే స్పందించి న్యాయం చేసే వరకు తమ పోరాటాన్ని కొనసాగిసత్తమని తెలియజేశారు.ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పర్టీ జనసేన,ముస్లిం ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,తమ సంఘీభావాన్ని తెలియజేశారు.ఈ మేరకు గిరిజన సంక్షేమ సంఘాలు మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉలవపాడులో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం

**ఉలవపాడు,ఏప్రిల్26,ప్రభాతవార్త:** ఉలవపాడు మండలంలోని సచివాలయం3 పరిధిలో ఉన్న అంబేద్కర్‌నగర్‌లో కందుకూరు శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి సూచనల మేరకు జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచర్ల ధనకోటి,సచివాలయ కన్వీనర్ దాసరి రాము,పార్టీ సీనియర్ నాయకులు దార్లకోటేశ్వరరావు,గృహసారథులు ఎర్రజొన్న మాధవరావు,గేర్ ఇమాన్యుల్,అల్లరి వాసు,కసుకుర్తి సుమలత,వాలంటీ ర్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నుడా పరిధిలో పక్కా గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి



**బిట్రగుంట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** బోగోలు మండలంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నుడా పరిధిలోని సచివాలయాల పరిధిలో పక్కా గృహాల నిర్మాణాల్ని వేగవంతం చేయాలని ఇన్‌చార్జ్ ఎంపిడివో సి.హెచ్.శ్రీదేవి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ, సచివాలయ కార్యదర్శులు, గ్రామ వాలంటీర్లతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటి వరకు నుడా పరిధిలో గల సచివాలయాలలో లేఅవుట్లలో ఎన్ని పక్కా గృహాలు నిర్మించారు, అవి ఏ స్థాయిలో వున్నాయో ఆమె సమీక్షించారు. తక్షణమే గ్రామ వాలంటీర్లు నుడాపరిధిలో హౌసింగ్ లబ్దిదారులతో కలిసి పక్కా గృహాలను నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల హౌసింగ్ ఎఇ వెంకటయ్య పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో యూత్ హంగామా



**బిట్రగుంట, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** బోగోలు మండలం కడనూతల ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఆర్ఎస్ఆర్ కార్నివాల్ పేరుతో యూత్ హంగామా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వి.ఎన్.రెడ్డి తెలిపారు. చదువుతో పాటు వ్యాపార మెళుకువులు కూడా నేర్చుకోవడం కోసం ఈ కార్యక్రమాన్ని కళాశాల వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవో ఆర్.వి. రమణారెడ్డి, కన్వీనర్ సునీల్‌రెడ్డి, వివిధ విభాగాలధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాళ్ళపాళెం హెల్త్ సెంటర్‌లో ఘనంగా పుట్టిన రోజు వేడుకులు




**కావలి రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వివిధ స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు, విశ్రాంత వసతి గృహ సంక్షేమాధికారి ఎస్.కె.ఖాదర్‌బాషా, చాంద్ బేగం మను మడు లతీఫ్ 12వ జన్మదినోత్సవ వేడుకలు కావలి రూరల్ మండలం తాళ్ళపాళెం హెల్త్ సెంటర్ వద్ద వివిధ బాధితులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా జరిగాయి. జన్మదిన కేక్‌ను కట్ చేసి అనంతరం బాధితులకు బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆదరణ కేంద్రం ఇన్‌చార్జ్ సుబ్బారావు, హ్యాపీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు సయ్యద్ ఘనీబాషా మాట్లాడుతూ లతీఫ్ జన్మదిన వేడుకలు తాళ్ళపాళెం ఆదరణ కేంద్రం వద్ద రోగుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా వుందన్నారు. లతీఫ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలి పారు. స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవాధ్యక్షులు ఎస్.కె.ఖాదర్‌బాషా, నాగూర్ సతీష్, మాఫిదా, అష్‌రాఫ్, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు ఎస్.కె.ఖాదర్‌బీ, కె.అరుణ్‌కుమార్, దేవరకొండ విజయ్, ప్రభయ్య, ఆదరణ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిమ్ నటుడు, నిర్మాత సిరాజ్ మొగల్‌ను సత్కరించిన విశ్వజనని ఫౌండేషన్

**కావలి రూరల్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లాలోని నరసరావుపేటలోని ఎకన్వెన్షన్, గ్రాండ్ నందు అంగరంగ వైభవంగా జరిగిన సినిమా, టివి, ఇతర రంగాల్లోని ప్రముఖులకు అవార్డులు ప్రదానం చేశారు. అందులో భాగంగా కావలి పట్టణానికి చెందిన విశ్రాంత తహశీల్దార్, షార్ట్ ఫిలిం మేకర్, సినీ నటుడు నిర్మాత సిరాజ్ మొగల్‌కు అవార్డును ప్రదానం చేసి ఆయన భార్యను దుశ్శాలువాతో సత్కరించారు. సిరాజ్ మొగల్ కళారంగంలోనే కాకుండా సామాజిక సేవలో తనవంతు సహాయ సహకారాలు అందజేసి అందరి ప్రశంసలు పొందారు. ఆయన ఇప్పటి వరకు 32 షార్ట్‌ఫిలింలలో నటించడమే కాకుండా నిర్మాతగా ఐదు షార్ట్ ఫిలిమ్స్ నిర్మించారు. సిబిఐ వర్సెస్ లవర్స్, ఆకాశంలో ఆశల హరివిల్లు, ఐరావణ పుణ్య దంపతులు వంటి పలు సినిమాలలో నటించి అందరి చేత అబినందనలు అందుకున్నారు. ఆయన అవార్డు అందుకున్న సందర్భంగా ఆయన అభిమానులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## రెండవపంటకు సాగునీరివ్వండి



**బిట్రగుంట, ఏప్రేల్ 26, ప్రభాతవార్త:** ఉలవపాళ్ళ బ్రాంచ్ కెనాల్‌కింద సాగుచేసే బోగోలు మండల రైతాంగానికి రెండవపంటకు సాగునీటిని విడుదలచేయాలని కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి రైతులు విజ్ఞప్తిచేశారు. మండలంలోని జువ్వలదిన్నె గడప, గడపకు మనప్రభుత్వం కార్యక్రమానికి వెళుతుండగ మార్గమద్యంలో మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు ఆద్వర్యంలో ఎం.ఎల్.ఎను కలసి రైతులు సాగు నీరుకోసం వినతిపత్రాన్ని అందించారు ఈసంద్భంగ వారు మాట్లాడుతు మొదటిపంట అకాల వర్షానికి కొంత దెబ్బతిని నష్టపోయామని సాగునీరు పుష్కలంగ అందుబాటులో వున్నందున రెండవపంటకు ఉలవపాళ్ళ బ్రాంచ్ కెనాల్‌కింద 5వేల ఎకరాలకు విడుదలచేయాలని కోరగ తప్పక ఇరిగేష్ అధికారులతో సంప్రదించి సాగునీరు అందిస్తామని హామీయిచ్చారు. ఈకార్యక్రమంలో ఎం.పి.టి.సి ఎకె సుందర్‌రాజుతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గడపగడప కార్యక్రమంలో ఎంఎల్‌ఎకు నీరాజనాలు



**బిట్రగుంట, ఏప్రేల్26, ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వలదిన్నె పంచాయతీలోని అలిచర్ల బంగారుపాళెంలో బుధవారం కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి నిర్వహిస్తున్న గడప, గడపకు మనప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతా ప్‌కుమార్‌రెడ్డికి ప్రజలు హారతులుపట్టి నీరాజనాలతో స్వాగతం పలికారు. గతవారం రోజులనుండి తీరప్రాంతమైన జువ్వలదిన్నె పంచాయతీలో గడప, గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొంటువుండడం తెలిసిందే. రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపదకాలను ఇంటింటికి వెళ్ళి ఆయన వివరించడంతోపాటు ఇంకనూ అందనివారికి అర్హతకలిగివుంటే అందించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. పార్టీలకతీతంగ సంక్షేమఫలాలు అందించాలన్నదే తమప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. ఈకార్యక్రమంలో మండలపార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘుతోపాటు ఇన్‌చార్జ్ తహసిల్‌దార్ జి.వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జ్ ఎం.పి.డి.ఒ శ్రీదేవి, ఇన్‌చార్జ్ ఎస్.ఐ ఆదిలక్ష్మి, ఎం.పి.టి.సి సభ్యులు ఎ.కె సుందర్‌రాజు పలువులు ప్రజాప్రతినిధులు, గ్రామకాపులు పాల్గొన్నారు.

## సంగంను పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దాలని వినతి



**సంగం ఏప్రిల్ 26 ప్రభాతవార్త** సంగంలో ప్రస్తుతం బా ్యరేజి నిర్మాణం అయిన తరువాత సర్వాంగ సుందరంగా తయారు అయిందని. దీనిని పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడుకి నాయకులు కర్నాటి రవీంద్రరెడ్డి వినతి పత్రం అందజేశారు. దీనికి మాజీఉపరాష్ట్రపతి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## నేత్రదానానికి ప్రజలు సహకరించాలి



**కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త :** కోవూరులోని వడ్డిపాలెం ప్రాంతంలో ఉన్న జయశ్రీ ట్యూషన్ అధినేత ముత్యాలరెడ్డి బుధవారం మరణించారు. కుటుంబ సభ్యుల ఆలోచనల మేరకు సుభాష్ సేవా సంఘం ఆధ్వర్యంలో ముత్యాలరెడ్డి రెండు నేత్రాలను అంధత్వ నివరణ సంస్థకు అందించేలా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ముత్యాలరెడ్డి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నారని, మరణానంతరం ప్రతి ఒక్కరూ నేత్రదానానికి ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రీతి, టెక్నీషియన్ లాలేష్, తదితరులు ఉన్నారు.

## స్మాష్ రాకెట్ విజేతలకు అభినందన సభ నేడు



**కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త :** జయపూర్‌లో ఇటీవల జరిగిన రెండవ జాతీయ స్మాష్ రాకెట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ స్త్రీ, పురుషుల జట్లు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయిలో 3,4 స్థానాలను సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం మధ్యాహ్నం 3 గంటలకు కోవూరులోని బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో క్రీడాకారులకు అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, స్మాష్ రాకెట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు దేవికలు తెలిపారు. కోవూరులోని పాఠశాల కార్యాలయంలో బుధవారం వారు మాట్లాడుతూ ఇటీవల రాజమండ్రిలో జరిగిన కిక్ బాక్సింగ్ రాష్ట్రస్థాయిలో పోటీల్లో నెల్లూరు జిల్లా బాలికల జట్టు 12 పతకాలలో 8 పతకాలు ఈ పాఠశాల విద్యార్థినులే సాధించారని, ఈ సందర్భంగా వారిని కూడా సన్మానించాలని నిర్ణయించుకున్నామని ఈ సందర్భంగా వారు తెలిపారు.

## గడపగడపకు మన ప్రభుత్వం ఎంతో ఉపయోగకరం



**కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోమన్‌రెడ్డి మేదస్సులో నుంచి వెలువడిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంతో ఉపయోగకరమని, దీని ద్వారా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి వివిధ పథకాల ద్వారా ఎంత మొత్తంలో జమ అవుతున్నాయో తెలుసుకునేందుకు వీలు పడిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిదిలోని వాగుమిట్ట , తదితర ప్రాంతాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఒక్కో కుటుంబానికి 2 లక్షల నుంచి 10 లక్షల వరకు వారి వారి ఖాతాలో నిధులు జమ కావడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ప్రజలు కూడా పార్టీలకతీతంగా ఇటువంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రికి తమ తోడ్పాటు అందించాలన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు , మహిళలు పూలవర్షం కురిపిస్తూ, హారతులు ఇస్తూ స్వాగతించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయ్ కుమార్, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, జిల్లా వైసీపీ యువజన నాయకుడు మాలెం సుధీర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు సీహెచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ షేక్. అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, ఎంపీడీవో శ్రీహరి, ఏఈలు పరమేశ్వరలింగం, వెంకటేశ్వర్లురెడ్డి, వినయ్ , ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంఈవో రహీమ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, నేతలు చిరంజీవి, అంజన్‌రావు, బాబు, శ్రీనివాసులురెడ్డి, శ్రీఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.

## గ్రామ సమస్యలపై సమీక్షా సమావేశం



**సైదాపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త** మండల పరిధిలోని కలిచేడు గ్రామంలోని గ్రామ సచివాలయం నందు ఎంపిపి పలుగోటి పెంచలమ్మ, గ్రామ సర్పంచ్ ఎస్ సురేష్‌బాబు ఆద్వర్యంలో సచివాలయ సిబ్బందికి, ఆరోగ్య సిబ్బంది, వాలింటర్లీకు గ్రామ సమస్యలపై బుధవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వేసవి కాలంలో ఎండలు పెరుగుతున్నందున మంచినటి సరఫరా విధానం, వడదెబ్బ, ఆరోగ్య సమస్యలు పరిసరాల పరిశుభ్రతపై పలు సూచనలు సలహాలు అందించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వాలింటర్లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన మాదాసు



**కలువాయి ఏప్రిల్ 26 ప్రభాతవార్త** జిల్లా కలెక్టర్ హరి నారాయణను కలెక్టరేట్‌లో గురువారం వైఎస్ఆర్ సిపి రాష్ట్ర నాయకులు మాజీ ఎంఎల్‌సి మాదాసు గంగాధరం కలువాయి మండల జెసిఎస్ మండల ఇన్‌చార్జి మాదాస్ యజ్ఞ పవన్‌లు మర్యాదపూర్వకంగాకలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు కాకర్ల రాక

**వరికుంటపాడు, ఏప్రేల్26, ప్రభాతవార్త:** మెట్టప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ఉచితవైద్యసేవలందించాలని దృఢసంకల్పంతో సంజీవనిఆరోగ్యరథం ప్రారంభోత్సవానికి కాకర్ల ట్రస్టుచైర్మన్ కాకర్ల సురేష్ గరువారం ఎర్రంరెడ్డిపల్లెకు రానున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగ మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు, కంభం విజయరామిరెడ్డిలు హాజరుకానున్నారు.

## మృతుని కుటుంబానికి వైఎస్ఆర్ భీమా అందజేత



**సైదాపురం ఏప్రిల్ 26 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని మన్నారపు సిద్దయ్య కాలనీలో ఎందోటి పోలయ్య అనారోగ్య కారణం వలన ఇటీవల మృతి చెందాడు. దీంతో వైఎస్ఆర్ భీమా పథకం ద్వారా తొలివిడతగా మృతుని కుటుంబసభ్యులకు గ్రామ ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్ పంచాయితీ కార్యదర్శి వంశీకృష్ణా బుదవారం 10 వేలు నగదు అందించారు. వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీనివాసులు వార్డు మెంబర్ రమేష్‌బాబు గ్రామ వాలింటరీలు ఉన్నారు.

## చలంచర్లలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలిరావాలి




**కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం చలంచర్ల గ్రామంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ నిలువెత్తు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు తరలివచ్చి జయప్రదం చేయాలని జనప్రకాషిణి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు కె.రవీంద్రకుమార్ తెలిపారు. కావలి పట్టణ రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి అంబేద్కర్ మనవడు డాక్టర్ భీమ్‌రావ్ యశ్వంత్‌రావ్ విచ్చేస్తారని తెలిపారు. ఆయన రాకను పురస్కరించుకొని గురువారం కావలి పట్టణంలోని అంబేద్కర్ బుద్ధవిహార్ నుండి 3 గంటలకు భారీ స్థాయిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. ఈ ర్యాలీలో అంబేద్కర్‌వాదులు, శ్రేయోభిలాషులు భారీగా తరలివచ్చి పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బుద్ధవిహార్ నిర్వాహకులు పాలేటి పుల్లయ్య బోధి, సామాజికవేత్త మాలకొండారెడ్డి, సంఘజ్యోతి బీద్మాచార్యులు అంబేద్కర్ యూత్ ఫోర్స్ జీవన్, వంశీ, మదన్, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ వ్యవస్థాపకులు హోరిష్ విగ్రహావిష్కరణ



**కావలి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని రోటరీ క్లబ్ భవనంలో రోటరీ వ్యవస్థాపకులు పాల్ పి.హోరిష్‌కాంస్య విగ్రహాన్ని బుధవారం మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ బాగ్‌సింగ్ వన్ను దంపతులు ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు, రోహిణి ఆక్వా అధినేత వేలూరు జయచంద్రనాయుడు మాట్లాడారు. పంజాబ్‌కు చెందిన రోటరీ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ బాగ్‌సింగ్ వన్ను దంపతులు కావలికి వచ్చి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. దేశవ్యాప్తంగా వున్న రోటరీ క్లబ్ భవనాలలో రోటరీ వ్యవస్థాపకుడు కాంస్య విగ్రహాన్ని బాగ్‌సింగ్‌వన్ను స్వీయ నిధులతో ఏర్పాటు చేయడం చెప్పుకోదగ్గ విశేషమన్నారు. సేవా రంగంలో రోటరీ క్లబ్ తన ప్రత్యేకతను చాటిచెబుతోందన్నారు. కావలి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత బాగ్‌సింగ్‌వన్ను, ఆయన సతీమణి, డిస్ట్రిక్ట్ గవర్నర్ వమ్మిన నాగసతీష్‌బాబు, అసిస్టెంట్ గవర్నర్ జోన్ 1 పి.బాలసుబ్రమణ్యం, రోటరీ కార్యదర్శి శ్రీరాం విష్ణువర్ధన్‌కుమార్, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## "మానమ్మకం నీవ్వే జగనన్న" విజయోత్సవ వేడుకలు

**కొడవలూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** కొడవలూరు మండలం, నార్త్‌రాజుపాలెంగ్రామంలోని విసిఆర్ గెస్ట్‌హౌస్ వద్దనున్న, వైసీపీ మండల కార్యాలయం నందు బుధవారం కోవూరు నియోజకవర్గంలో "మా నమ్మకం నీవ్వే జగనన్న" అనే కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్లతో, మండల సచివాలయం కన్వీనర్లతో , గృహసారధులతో కోటి ఇల్లులు పూర్తిచేసుకున్న శుభతరుణంలో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి సూచనలు మేరకు డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు ఆధ్వర్యంలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తల హాజరైనారు. ఈ సందర్భంగా డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు మాట్లాడుతూ శాసనసభ్యులు సూచనలు మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ఏ రాష్ట్రంలోఎక్కడ లేని విధంగా ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన "మానమ్మకం నీవ్వే జగనన్న" కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసిన సచివాలయం కన్వీనర్లకు, మండల కన్వీనర్లకు, నాయకులకు ప్రత్యేక దన్యవాధాలు తెలిపారు. అంతేగాక ఒకవైపు నియోజకవర్గంలో శాసనసభ్యులు గడప గడప కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, సంక్షేమ పథకాలు అందిస్తున్నారు అని తెలిపారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ జగనన్న ప్రభుత్వం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గంలోని మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జనసైనికునికి ప్రమాదభీమా అందించిన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్



**నెల్లూ ్లరు, ఏప్రిల్26 ప్రభాతవార్త-విద్య** గత కొద్ది నెలల క్రితం బుచ్చిలో ప్రమాదానికి గురైన నెల్లూరు రూరల్ మండలం ఆమంచర్ల చెందిన జనసేన పార్టీ సభ్యత్వం కలిగిన నాయకుడు తోలక శ్రీహరికి పార్టీ జిల్ల అధ్యక్షులు మనుక్రాంత్ చెనా ్నరెడ్డి బుధవారం ప్రమాధభీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత అక్టొబరులో బుచ్చిరెడ్డిపాలెం ప్రాంతంలో ప్రమాధానికి గురైన తమ నాయకులు తమ పార్టీలో క్రీయాశీలక సభ్యత్వం కలిగి ఉన్నారన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే ఆయనను హాస్పిటల్‌లో చేర్పించటం కొద్ది రోజులకు ఆయన కోలుకోవటం జరిగిందన్నారు. ప్రస్తుతం బాదితునికి రూ.37వేల ప్రమధాబీమా నగదును అందించటం జరిగిందన్నారు. రాష్టంలోని ఏ ఇతర పార్టీలకు సాధ్యం కాని విధంగా తమ అధినేత పవన్‌కళ్యాణ్ పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమాన్ని దృష్టిలోఉంచుకుని ప్రమాదభీమాను చేయించటం జరిగిందన్నారు. వివిధ కారణాల ద్వారా ప్రణాపాయం సంభవించినా, లేక అంగవైకల్యం పొందినా ఈ బీమా నగదు బాధితుని కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే ఇంటి పెద్దను కోల్పో యిన అనేకమంది ఇండల్లలో ఈ ప్రమాదభీమా నగదు కొద్ది మేర ఆదరణగా నిలిచిందన్నారు. ఆలాగే శ్రీహరి త్వరిత గతిన కోలుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజబ్‌బాబు, సుందర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల ద్రోహి చంద్రబాబే



**కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త :** చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఆశించిన మేర పదవులు ఇవ్వకుండా వారిని అనేక విధాలుగా మాట్లాడిన చంద్రబాబే ఎస్సీ, ఎస్టీల ద్రోహి అని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎస్సీల ద్రోహి అని విమర్శించడం 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన చంద్రబాబుకు తగద న్నారు. జగన్‌మోహర్‌రెడ్డి రెడ్డి అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనార్టీలకు తమ మంత్రి వర్గంలో పెద్దపీట వేయడమే కాకుండా వారి సంక్షేమానికి బాటలు వేస్తున్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డికి పోయేకాలం దగ్గరలోనే ఉందని విమర్శించడం చంద్రబాబుకు తగదన్నారు. పోయేకాలం నీకే దగ్గరలో ఉందని, ఇప్పటికే ప్రజలు నిన్ను తిరస్కరించి ఇంట్లో కూర్చోబెట్టారని, రానున్న ఎన్నికల్లో తండ్రి, కొడుకులు ఇద్దరు నారావారిపల్లికి పోయేందుకు తట్టా బుట్టా సర్దుకోవాలని ఎద్దేవా చేశారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వినూత్న సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టడమే కాకుండా పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించిన ఏకైక వ్యక్తి జగన్ మోహన్‌రెడ్డినే అన్నారు. ప్రజల ఆశీర్వాదం జగన్‌మోహన్‌రెడ్డికి ఉందని, ప్యాకేజీలకు, కమీషన్లకు అమ్ముడుపోయిన చంద్రబాబుకు ముఖ్యమంత్రిని విమర్శించే అర్హత లేదన్నారు. దళిత ద్రోహులు ఎవరో ప్రజలకు ఇప్పటికే పూర్తిగా అవగతమైందని, ఇప్పటికే లోకేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌లు దళితులను అనరాని మాటలు కూడా అన్నారన్నారు. కేవలం హోదా కోసమే ఎన్‌డీఏ నుంచి బయటకు వచ్చానని చంద్రబాబు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. పర్సంటేజీలు తీసుకుని హోదాను మర్చిపోయిన చంద్రబాబు ప్రస్తుతం ఎన్నికలు వస్తున్నాయని ఎబ్బం గడుపుకునేందుకే పిచ్చి వాగుడు వాగుతున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు నాయుడు ఇష్టానుసారంగా మాట్లాడడం మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, ఏపీఎల్‌డీఏ చైర్మన్ విజయ్‌కుమార్, డీఎల్‌డీఏ డైరెక్టర్ దినేష్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కె. శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు టి. పార్వతి, జలజీవన్ మిషన్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ సుబ్బారెడ్డి, జిల్లా వైసీపీ యువజన నాయకుడు మాలెం సుధీర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్‌లు సీహెచ్ లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ షేక్. అహ్మద్, ఎంపీటీసీ సభ్యులు బాబురావు, ఎంపీడీవో శ్రీహరి,ఏఈలు పరమేశ్వరలింగం, వెంకటేశ్వర్లురెడ్డి, వినయ్ , ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, ఎంఈవో రహీమ్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌రెడ్డి, నేతలు చిరంజీవి, అంజనరావు, బాబు, శ్రీనివాసులురెడ్డి, శ్రీఖర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు.






## మైక్రో ఫైనాన్స్ ఉచ్చులో పొదుపు మహిళలు పడవద్దు



**కోవూరు, ఏప్రిల్ 26 ప్రభాతవార్త** : జిల్లాలోని పొదుపు గ్రూపు సభ్యులు రుణాల కొరకు ఆశపడి మైక్రో ఫైనాన్స్ ఉచ్చులో పడవద్దని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి అన్నారు. కోవూరులోని ఫిన్ కార్పొరేషన్, స్పందన మైక్రో ఫైనాన్స్ సంస్థలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థల తీరు దారుణంగా ఉందనే సమాచారం రావడంతో బుధవారం జిల్లా వ్యాప్తంగా 6 బృందాలు ఏర్పడి కందుకూరు, ఆత్మకూరు, నెల్లూరు, గూడూరు, కావలి, కోవూరు ప్రాంతాల్లో ఉన్న ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలపై ఆకస్మిక దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. చట్టపరంగా ఈ మైక్రో ఫైనాన్స్ సంస్థలు పొదుపు గ్రూపుల్లో సభ్యులుగా ఉన్న మహిళలకు రుణాలు ఇవ్వకూడదన్నారు. అదేవిధంగా ఆర్‌బీఐ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఈ సంస్థ ఎప్పుడు ఏర్పాటు చేసింది, సంస్థలో ఎంతమంది సభ్యులు ఉన్నారు, ఈ సంస్థ ద్వారా ఇచ్చే రుణాలకు సంబంధించి వడ్డీ ఏ మేరకు తీసుకుంటారో అనే విషయాలను ఖాతాదారులకు అర్థమయ్యేలా ప్రతి కార్యాలయంలో ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఈ సంస్థలకు 13 ప్రశ్నలతో ఒక నివేదిక ఇచ్చామని, దీనికి 5 రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చామని, వారు ఇచ్చిన సమాచారం మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో తదుపరి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పొదుపు గ్రూపులో ఉన్న సభ్యులకు స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకుల ద్వారా రూపాయి వడ్డీకే రుణాలు అందిస్తున్నామని, అయితే మైక్రో ఫైనాన్స్ సంస్థలు వారు ఇచ్చే రుణాలకు 2 నుంచి 3 రూపాయల మేర వడ్డీ తీసుకుం టున్నారన్నారు. ఈ విషయాన్ని ప్రతి పొదుపు మహిళ తప్పక తెలుసుకోవాలన్నారు. కేవలం పొదుపు మ హిళలు రుణాల కోసం ఆశపడి అధిక వడ్డీలకు ఈ సంస్థ ద్వారా రుణాల కొరకు ఆశపడవద్దన్నారు. ఇక నుంచి మైక్రో ఫైనాన్స్ సంస్థలు ఆర్‌బీఐ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం నడుచుకోవాలని, లేని ప్రకారం ఈ సంస్థలను చట్టప్రకారం సీజ్ చేయడం జరుగుతుందన్నారు. పేదల అవసరాలను ఆసరాగా తీసుకుని వారిని ఇబ్బందులు పెడితే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ లలిత, ఏపీఎం వెంకటస్వామి, సీసీలు రాజశేఖర్, సౌరి ఉన్నారు.

## నేటి నుండి అంగరంగ వైభవంగా

### జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో మహాకుంభాబిషేక వేడుకలు





**బుచ్చి ఏప్రిల్ 26 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలో ఈనెల 27 నుండి మే 3 వ తేది వరకు శ్రీశ్రీశ్రీ శంకర విజేయంద్ర సరస్వతీస్వామి ఆశీస్సులతో మహాకుంభాబిషేకం నిర్వహించను న్నట్లు ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు తెలి పారు. రాజ్యసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి,కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి గీతమ్మ,హైదరాబాద్‌కు చెందిన కొలన్ రాజారెడ్డి,పూజితమ్మ దంపతుల సహాకారంతో ఈకార్యక్రమాన్ని 7 రోజులు పాటు నిర్వహించడానికి సర్వం సిద్ధం చేశారు.ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అత్యంత సుందరంగా అలం కరించారు. ఆలయంలో హోమా గుండాలు ఏర్పాటు చేశారు. చలువ పందిళ్ళు వేశారు. శ్రీశ్రీశ్రీ విజేయంద్ర సరస్వతీ శిష్యబృందం విడిదికి అన్నిఏర్పాటు చేశారు. ఈకార్య క్రమానికి రాష్ట్ర నలు మూ లల నుండి పెద్దఎత్తున శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి భక్తులు విచ్చేస్తున్నారు.1969,2008 తరువాత 15సంవత్సరాలకు చేస్తున్న మహాకుంభాభిషేకానికిపెద్దలు పెద్దఎ త్తున తరలివస్తున్నారు. పెద్దఎత్తున పోలీస్ బలగాలు కూడా వస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.జిల్లాలో పలువురు ప్రముఖులు మహాకుంభాభిషేకం కార్యక్రమానికి విచ్చేస్తున్నట్లు ఆయన చెప్పారు.భక్తులు పెద్ద ఎత్తునతరలివచ్చి ఈ మహాకుంభాభిషేకం మహోత్సవంలో పాల్గొని తరించాలని ఆయన పిలు పునిచ్చారు.

## అభయాంజనేయస్వామి వార్షిక వేడుకలు



వింజమూరు,ఏప్రిల్26ప్రభాతవార్త: వింజమూరు పంచాయతీ పరిధిలోని పాతూరు ప్రాంతంలో వేంచేసియున్న అభయాంజనేయస్వామి 20వ వార్షిక వేడుకలను ఆంజనేయస్వామి భక్తబృందం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. స్వామివారిని నమ్మి కొలిచిన వారికి కష్టాలు కడతేరుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అట్టి స్వామి పాతూరు నడిబొడ్డున వేంచేసి గ్రామాన్ని పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎలాంటి కష్టాలు ,బాధలు లేకుండా కాపాడుతున్నాడని విశ్వసిస్తున్న భక్తులు ఆయన వార్షిక వేడుకలను ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మంగళవారం హనుమాన్‌జయంతిని పురస్కరించుకొని స్వామివారికి గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయా న్నే స్వామివారికి పంచామృత అభిషేకం, జలాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజాకార్యక్రమాలు జరిపించిమొక్కులు చెల్లించారు.బుధవారం ఉదయం ప్రత్యేకపూజల అనంతరం మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్య క్రమాలను నిర్వహించారు. కోడూరు నాగిరెడ్డి, గడ్డం రమణయ్య, మంచాల రవీ ంద్ర, చెరుకూరు సురేష్‌నాయుడు, శ్రీనివాసులు నాయుడు, రంగపనాయుడు, సతీష్‌నాయుడు, వెంకటేశ్వర్లునాయుడు, మంచాల శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు .

## మెగా పీపుల్స్ సర్వేలో పాల్గొన్న కోటికి పైగా కుటుంబాలు



**నెల్లూరు సిటీ,ఏప్రిల్26,ప్రభాతవార్త** మా నమ్మకం నువ్వే జగన్ కార్యాక్రమంలో భాగంగా నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వేలో కోటికి పైగా కుటుంబాలు పాల్గొన్నాయని రాష్ట్ర వ్యావసాయ,సహకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ ఇడ తెలిపారు. నెల్లూరు వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలోమెగా పీపుల్స్ సర్వేలో కోటికిపై గా కుటుంబాలు పాల్గొన్న సందర్భంగా ఆత్మకూరు శాఖసనసభ్యులు మేకపాటివిక్రమ్‌రెడ్డి,శాసనమండలి సభ్యులు బల్లి కళ్యాణ్‌చక్రవర్తి,మేరిగ మురళీధర్,డిసిసిబి చైర్మన్ వీరరచలపతి,నుడాచైర్మన్ ముక్కాల ద్వారకానాధ్,డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్,వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి,మాజీ కేంద్ర బ్యాంక్ సహకార చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి తదితరులు కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లా,డుతూ మా నమ్మకం నువ్వే జగన్‌లో సీఎం చేపట్టిన పథకాలను గత ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్నామన్నారు.కోటిఇళ్లను తిరిగి ప్రభుత్వ సంక్షేమపథకాలను వివరించామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవతంత చేసిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.వైసీపీ పాలన పట్ల ప్రజలుసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.టిడిపి సానుభూతిపరులు,టిడిపి నేతలు సైతం తమ ఇళ్లకు స్టిక్కర్లు అంటించుకుంటున్నారన్నారు.రానున్నఎన్నికల్లో 175సీట్లలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం తగదు



కోవూరు, ఏప్రిల్ 26ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో గల ముఖ్య ఉద్దేశాన్ని ప్రతి ఉదోనయగి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా దృష్టి పెట్టాలని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని పెళ్లకూరు కాలనీలో ఉన్న గ్రామ సచివలయం-2ను బుధవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజే 90 శాతం హాజరు కావాలన్నారు. ప్రతి కార్యాలయంలో ఇన్‌స్పెక్షన్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఏ ఉద్యోగి అయినా సెలవు పెడితే ఆ బాధ్యతను సచివాలయ ఉద్యోగులు ఎవరో ఒకరు తీసుకోవాల్సి న అవసరం ఉందన్నారు. స్పందనలో వచ్చే అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. వెలుగు ఏపీఎం వెంకటస్వామి, సీసీలు రాజశేఖర్, సౌరి ఉన్నారు.

## గురుకుల పాఠశాలల్లో ప్రవేశానికి గడువు ఈనెల 28వరకు పెంపు




**నెల్లూరుటౌన్, ఏప్రేల్26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో ప్రవేశంకోరే విద్యార్థులకు ఆన్‌లైన్‌ద్వారా ధరఖాస్తులను చేసుకునేందుకు ఈనెల28వ తేదివరకు గడువు పెంచడం జరిగిందని జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఆటోనగర్ మైనారిటి బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ టి.కామేశ్వరి తెలిపారు.బుదవారంసాయంత్రం తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాలసంస్థ గుంటూరువారిచే నిర్వహిస్తున్న గండిపాళెం(బాలుర), తుమ్మలపెంట (బాలికలు), ఆత్మకూరు(బాలికలు),నెల్లూరు(మైనారిటి బాలురు),ఈగురుకుల పాఠశాలలు నెల్లూరు జిల్లాలో వున్నాయని వీటిల్లో విద్యార్థుల ప్రావేశానికి ధరఖాస్తులనుఆహ్వానిస్తున్నామన్నారు.అలాగే తిరుపతి జిల్లాలోని వెంకటగిరి (బాలికలు),చిల్లమానుచేను(బాలురు),వెంకటగిరి జూనియర్ కళాశాల(బాలురు),ఈగురుకు పాఠశాలలు,కళాశాలల్లో చేరే విద్యార్థులు అన్‌లైనద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.ఈరెండు జిలాల్లో పేర్కొన్న పాఠశాలల్లో 5వతరగతి నూతన ప్రవేశానికి 6,7,8 తరగతుల్లో ఇంకనూ మిగిలివున్న సీట్ల భర్తీకొరకు జూనియర్,డిగ్రి కళాశాలల మొదటిసంవత్సరం ప్రవేశంకొరకు జిల్లాల్లోని ఆశక్తిగల అభ్యర్థులు ఆన్‌లైన్‌ద్వార ఈనెల28వతేది సాయంత్రం 5గంటలకల్లా ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించడం జరిగిందని ప్రిన్సిపాల్,మరియ జిల్లా కన్వీనర్ టి.కామేశ్వరి తెలిపారు.9701889873అనే చరవాణీని సంప్రదించి కావలసిన సమాచారాన్ని అభ్యర్థులు లేదా తల్లి,దండ్రులు తెలుసుకోవచ్చని ఆమెకోరారు.


## జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి మా కక్షిదారులైన బాలాజీ ఏజెన్సీస్ & ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ వారు తెలియజేయడం ఏమనగా! క్రింద కనబరిచిన వ్యక్తులు వారి పేరు ప్రక్కనే కనబరిచిన టోటల్, డ్యామేజ్‌డు వాహనములు రిపేరు చేయుట కొరకు, తిరుపతి మరియు నెల్లూరులో కల మా మహేంద్ర షోరూమ్ వద్ద క్రింది కనబరిచిన పట్టికలో చెప్పియున్న తేదీలలో, విడిచిపెట్టి వెళ్ళడము జరిగినది. వారికి రిపేరు గల ఖర్చు మరియు రోజుకు రూ.150/-లు చొప్పున పార్కింగ్ చార్జీస్ కట్టించవలసి వస్తున్నదని మా కక్షిదారులు తెలియ పరచియున్నారు. కాని చాలా సంవత్సరములు గడిచినను రిపేరు కొరకు చార్జీలు క్రింద కనిన వారు కట్టియుండలేదు. పలుమార్లు ఫోన్లు ద్వారా, లెటర్లు ద్వారా వచ్చి వాహనము తీసుకు వెళ్ళమని మా కక్షిదారులు తెలియపరచియున్నారు. అయినను క్రింది కనిన వాహనములు ఎవరూ వచ్చి తీసుకు వెళ్ళలేదు. చాలా సంవత్సరముగా అలా విడిచి పెట్టడము వలన వాహనములు బాగా త్రుప్పు పట్టి శిధిలములు అయినవి. మా షోరూమ్ వద్ద వాటిని నిల్వయుంచలేకపోచున్నాము. మా కక్షిదారులకు మీరు కట్టవలసిన పార్కింగ్ చార్జస్ కట్టవలసినదిగా ఈ జనరల్ నోటీసు ద్వారా మా కక్షిదారులు, పై కనబరిచిన వారికి తెలియ చేస్తున్నారు. ఈనాటి నుండి 15 రోజులలోపు క్రింద కనబరిచిన వారు వచ్చి మా కక్షిదారులు విధించిన చార్జీలు కట్టి, వారి శిధిలమైన వాహనములు మా కక్షిదారుల ప్రాంగణము నుండి తీసుకు వెళ్ళవలసియున్నది. లేనిచో మా కక్షిదారులు తగు సివిల్ చర్యలు, క్రింద కనబరిచిన వారి మీద తీసుకోగలరు మరియు క్రింద కనబరిచిన శిధిలమైన వాహనములు బహిర్గతం (Dispose) చేసి తొలగించబడుతాయి.

| S.No. | Model | Vehicle Number | Inward Date | Customer Name |
|---|---|---|---|---|
| 1 | BOLERO PICK-UP | AP26TA6218 | 02/03/2015 | LAKSHMI SRINIVASA AGENCIES |
| 2 | BOLERO MAXI TRUCK | AP26TG0381 | 24/11/2020 | NALLURI BALAKRISHNA |
| 3 | MAXXIMO | AP26TA4367 | 05/06/2017 | SRIHARI ANNAPUREDDY |
| 4 | MAXXIMO | AP27TU4315 | 27/08/2020 | ATLA SUBBAREDDY |
| 5 | MAXXIMO | AP27TT4734 | 02/03/2016 | K.SAHEB |
| 6 | MAXXIMO MINI VAN | AP26TA7644 | 01/02/2016 | SURESH KUMAR KOVURU |
| 7 | BOLERO MAXI TRUCK | AP26TG1642 | 03/10/2020 | RACHURI PADMA |
| 8 | MAXXIMO MINI VAN | AP26TV1290 | 28/05/2015 | DENUVUKONDA VASUNDHARA |
| 9 | MAXXIMO | AP27TV1031 | 20/04/2015 | PINNI BRAHMAIAH |
| 10 | BOLERO MAXI TRUCK | TN52P6122 | 25/02/2020 | SOLOMON REUBEN |
| 11 | MAXXIMO LOAD | AP26TA0864 | 09/04/2012 | Mahindra and Mahindra Ltd |
| 12 | MAXXIMO PLUS | AP26TC0104 | 30/04/2019 | JANGAM VEERAIAH |
| 13 | BOLERO MAXI TRUCK | AP26TC5716 | 21/09/2016 | JALLURI KONDA BABU |
| 14 | GENIO | AP26TA9509 | 18/04/2015 | MUNI KRISHNAREDDY DUVVURU |
| 15 | ALFA PASSENGER | AP26TT5772 | 09/08/2012 | P.KISHORE CHAITANYA |
| 16 | MAXXIMO LOAD | AP03TC2907 | 20/06/2017 | GUTHA HARI KUMAR |
| 17 | TUV300 | AP27BC0745 | 31/08/2017 | CHANAMALA VENKATESWARLU |
| 18 | TUV300 | AP26BH0856 | 23/11/2019 | KRISHNAPATNAM SECURITY SERVICES PRIVATE LTD. |
| 19 | XYLO | AP26TA5152 | 13/12/2014 | RAMAMURTHY PASUPULETI |
| 20 | SCORPIO | AP26AF1114 | 03/03/2011 | S.GANGADHAR REDDY |
| 21 | SCORPIO | KA01MG5858 | 18/08/2020 | JANARDHAN REDDY. M |
| 22 | KUV100 | AP26BM2439 | 08/12/2018 | CHITTALURU JYOTHI |
| 23 | SCORPIO | AP04R1830 | 17/03/2017 | S.RAMA MUNEMMA |
| 24 | LOGAN | AP28DD2367 | 12/08/2018 | PUTTA SUBBARAYULU |
| 25 | LOGAN | AP02R0333 | 15/07/2014 | ROMALA KESHAVALU REDDY |
| 26 | SCORPIO | AP26G8199 | 04/01/2021 | N.CHINNA VENKATA SWAMY |
| 27 | BOLERO CAMPER GOLD | AP26TA2455 | 11/04/2020 | SATISH DANDI |
| 28 | BOLERO ZLX | AP39BM3474 | 08/11/2022 | VANDAVASI VIJAYA KISHORE |
| 29 | XYLO | AP26TB1539 | 11/08/2018 | SIREESHA PEDIPNA |

VMR Legal LLP, Advocate
High Court of A.P & Tirupati.
Cell : 9440353827

ఇట్లు... బాలాజీ ఏజెన్సీస్ అండ్ ఇండస్ట్రీస్
వి. సతీష్, ఇంటర్నల్ ఆడిటర్, సెల్ :9299999353


## పరిశ్రమల్లో స్థానికులు ఉద్యోగాలు ఇప్పిస్తాం



**ముత్తుకూరు,ఏప్రిల్26,ప్రభాతవార్త** ఏపీ జోన్కో థర్మల పవర్ వల్ల భూములు కోల్పయిన కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించడంలో పూర్తి బాధ్యతతీసు కుంటానని ఇప్పటికి 200మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిం చడం జరిగిందని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితెలిపారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్ర అభివృద్ధి కోసం ఎంతోకృషిచేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా సరే ముఖ్య మంత్రికి బ్రహ్మరథం పడుతు న్నా రన్నా రు.మన ప్రభుత్వం గడపగడకు వెళ్లి ప్రభుత్వపథకాల అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలు సుకుని వెంటనే అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందేలా చేస్తున్నారన్నారు.ముందుగా స్థానిక వైసీపీ నాయకుడు ఈపూరు కోటారెడ్డి,ఈపూరు గిరిధర్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ బత్తాన్ని కనకయ్య మంత్రికి ఘనస్వా గతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఎస్‌ఆర్ విద్యార్థులు

**నెల్లూరు,ఏప్రిల్26 ప్రభాతవార్త-విద్య** బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పలితాల్లో నగరంలోని స్థానిక ఎస్‌ఆర్ విద్యాసంస్దల విద్యార్థులు సత్తా చాటారు. ప్రథమ సంవత్సరంలో ఎంపిసి విభాగంలో కె.తేజారెడ్డి 470 మారు కులకు గానూ 464సాధించి ప్రతిభ కనపరిచారు. బైపిసీ విభాగంలో వై.నిత్య 434 మార్కులు సాధించి సత్తా చాటారు. అలాగే 463,432,431 మార్కులు సాదించి మిగిలిన విద్యార్థులు ప్రతిభ చాటారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఆదిత్య 978 మార్కులు, బి.సూర్యప్రకాష్972 మార్కులు సాదించి జయకేతరం ఎగురవేశారు. ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎస్‌ఆర్ కళాశాలల రాయలసీమ డిజీఎం సమ్మిరెడ్డి, డీన్ కృష్ణారెడ్డి,ఎజిఎం రణదీర్‌రెడ్డిలు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తమ విద్యాసంస్థలు స్థాపించిన ప్రథమసంవత్స రంలోనే ఇంతటి విజయాలు సాదించటం గర్వకారణమన్నారు.రానన్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించేందుకు ప్రణాళికలు సిద్ధంచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరేందర్ రెడ్డి, సిబ్బంది జయప్రకాష్, కిరణ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.